# జ్యేష్ఠశుద్ధ దశమి దశపాపహరాదశమి

# గంగావిర్భావదినం

**సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్**

Regd. 192/2019



## జ్యేష్ఠశుద్ధ దశమి దశపాపహరాదశమి, గంగావిర్భావదినం.

## *పది పాపాలను పోగొట్టే పర్వదినమే దశ పాపహర దశమి*

ఈరోజు సమీప నదిలో గంగాస్మరణతో స్నానం చేయాలి. నది లభ్యం కానప్పుడు వాపీకూప తటాకాదులు వేటిలోనైనా, లేదా ఇంట్లో స్నానం చేసేటప్పుడైనా గంగా నామస్మరణ చేయాలి.

జ్యేష్ఠ మాసంలోని శుక్ల పక్ష దశమిని 'దశ పాపహర దశమి' అని పిలుస్తారు. ఈ రోజు గంగామాత అవతరించిన రోజు. శాస్త్ర విహితంగా కొన్ని విధులను పాటిస్తూ పండుగను జరుపుకోవడం వల్ల పది రకాలైన పాపాలు అంటే దశ పాపాలు తొలగిపోతాయి. కనుక ఈ రోజు 'దశపాపహర దశమి' గా ప్రసిద్ధి పొందింది. గంగానది ఆవిర్భవించిన రోజు కనుక ఉత్తరాదిన 'గంగా దశహర గంగోత్సవం' గా పిలుస్తారు. గంగాదేవి ఆరాధనకు ఇది ప్రీతిపాత్రమైన రోజు. గంగాదేవి మాహాత్మ్యాన్ని గురించి స్కాంద పురాణంతో సహా పలు పురాణాలు, స్మృతి కౌస్తుభం, వ్రత నిర్ణయ కల్పవల్లి, వాల్మీకి రామాయణం, మహా భారతంలో గాంగేయుని (భీష్ముని) వృత్తాంతంలో వర్ణించడం జరిగింది. వనవాసానికి వెళ్తూ, సీతాదేవి గంగను పూజించి, తిరిగి

వచ్చాక గంగోత్సవం జరుపుతానని మొక్కుకున్నట్టు రామాయణ కథ.

ఇంతటి మాహాత్మ్యం ఉన్న గంగామాతను ప్రస్తుతిస్తూ స్కాంద పురాణం

'జ్యేష్ఠమాసి సితే పక్షే దశమీ హస్త సంయుతా
హరతే దశపాపాని తస్మార్దశ హరా స్మృతా!"

అన్నది. ఈ రోజు గంగా స్నానం, పూజ దశ విధాలైన పాపాల నుండి విముక్తి కలిగిస్తుంది

లోకంలో మనుషులు తెలిసీ, తెలియక పాపాలను చేయడం సహజం అయితే వాటి నుండి వచ్చే ఫలాలను అనుభవించినప్పుడు కాని పరిస్థితి అర్థం కాదు. అప్పుడు మాత్రమే అశుభాలను తొలగించు కోవడానికి ప్రయత్నం చేస్తారు. అదృష్టం కొద్దీ మనం చేసిన పాపాల నుండి విముక్తి పొందడానికి ఎన్నో ఉపాయాలను మన పూర్వులు శాస్త్రాల రూపంలో మనకు అందించారు. వాటిని ఆచరించి విముక్తి పొందవచ్చు. అటువంటి అవకాశమే

'దశ పాపహర దశమీ వ్రతం' .


సర్వం శ్రీసాయి
ఈ పన్నెండు నామాలతో గంగను
స్మరించితే పాప హరణం.
నందినీ నళినీ సీతా మాలినీ చ మహాపగా!
విష్ణు పాదాబ్జ సంభూతా గంగా త్రిపథ గామినీ!!
భాగీరథీ భోగవతీ జాహ్నవీ త్రిదశేశ్వరీ
ద్వాదశైతాని నామాని యత్ర యత్ర జలాశయే!
స్నానకాలే పరేన్నిత్యం మహాపాత నాశనమ్!!
ఈరోజు సమీప నదిలో గంగాస్మరణతో
స్నానం చేయాలి. నది లభ్యం కానప్పుడు
వాపీకూప తటాకాదులు వేటిలోనైనా,
లేదా ఇంట్లో స్నానం చేసేటప్పుడైనా గంగా
నామస్మరణ చేయాలి.

## ఆ పది పాపాలూ ఏమిటంటే...

పది విధాలైన పాపాలను సామాన్యంగా నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ఎప్పుడో అప్పుడు చేస్తూనే ఉంటారు. అవి శారీరక, వాచిక, మానసిక సంబంధం కలిగి ఉంటాయి.

శారీరకంగా చేసే పాపాలు మూడు. అవి: అపాత్రదానం, శాస్త్రం అంగీకరించని హింస చేయడం, పరస్త్రీ లేదా పురుషునితో సంగమించడం.

వాచికంగా (నోటిద్వారా) చేసే పాపాలు నాలుగు. అవి: పరుషంగా మాట్లాడడం, అసత్యం పలకడం, చాడీలు, వ్యర్థ ప్రలాపాలు చేయడం, సమాజం వినలేని భాషను ఉపయోగించడం.

మానసికంగా (మనస్సుద్వారా) చేసే పాపాలు మూడు. అవి: పర ద్రవ్యాన్ని తస్కరించాలనే దుర్బుద్ధి, ఇతరులకు బాధ కలిగించే పనులు చేయడం, వ్యర్థమైన అహంకారాన్ని కలిగి ఉండడం.



## వ్రతం ఎలా చేయాలంటే...

ఈ రోజున గంగాస్నానం చేయడం వల్ల ఆ పాపాలన్నిటినీ గంగాదేవి హరిస్తుందని స్కాంద పురాణం చెప్పింది. వాస్తవానికి ఇది పది రోజులు ఆచరించవలసిన వ్రతం. జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకూ అనుష్ఠించవలసి ఉంది. అందరికీ ఇలా చేయడం కుదరకపోవడంతో ఒక్క రోజుకే- అంటే చివరి రోజైన దశమి నాటికి పరిమితమైంది.

పవిత్రమైన దశపాపహర దశమి రోజున గంగా నదిలో స్నానం చేయాలని శాస్త్రం చెబుతోంది. అది కూడా శివుని నివాస స్థానమైన కాశీ క్షేత్రంలోని దశాశ్వమేధ ఘాట్‌లో చేస్తే విశేషమైన ఫలితాన్నిస్తుందని పేర్కొంటోంది. అందుకు వీలుపడని పక్షంలో మరేదైనా నదిలో కానీ, కాలువలో లేదా చెరువులో కానీ, అదీ కుదరకపోతే ఇంటిలోని బావి వద్ద గంగా స్తోత్రం చేస్తూ, భక్తి శ్రద్ధలతో-

‘ ‘మమ ఏతజ్జన్మ జన్మాంతర సమూద్భూత దశవిధ పాపక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం దశహర మహాపర్వ నిమిత్తం స్నాన మహం కరిష్యే!’’- అని సంకల్పం చెప్పుకొని స్నానం చేయాలి. స్నానం చేశాక- పితృ తర్పణాలు, నిత్యానుష్ఠానాలను యథావిధిగా

నిర్వర్తించాలి. తరువాత తీర్థ పూజ చేయాలి. పూజలో "నమశ్శివాయ్యై, నారాయణ్యై, దశపాపహరాయ్యై, గంగాయ్యై!" అనే మంత్రం చెబుతూ నారాయణుణ్ణీ, రుద్రుణ్ణీ, బ్రహ్మనూ, సూర్యుణ్ణీ, భగీరథుణ్ణీ, హిమవంతుణ్ణీ ఆవాహన చేసి, షోడశోపచారాలతో పూజించాలని శాస్త్రవచనం.

తలచుకోవాల్సిన ద్వాదశ నామాలు...

దశపాపహర వ్రతం చేయడానికి వీలుకానివారు గంగామాత ద్వాదశనామాలు- "నందినీ, నళినీ, సీతా, మాలినీ, మహాపగా, విష్ణు పాదాబ్జ సంభూతా, గంగా, త్రిపథగామినీ, భాగీరథీ, భోగవతీ, జాహ్నవీ, త్రిదశేశ్వరి' ' అనే పన్నెండు నామాలను తలచుకుంటూ అందుబాటులో ఉన్న జలవనరులలో మునకలు వేస్తే- గంగానదీ స్నానాన్నీ, వ్రతాన్నీ నిర్వహించగా ప్రాప్తించే ఫలానికి సమానమైన ఫలం పొందుతారని శాస్త్రం చెబుతోంది. దశపాపహర వ్రతం చేసినా, నాడు స్కాంద పురాణయుక్తంగా గంగాస్తవం చేస్తూ గంగలో స్నానం చేసినా సకల సౌభాగ్యాలతోపాటు అష్టైశ్వర్యాలనూ... కరుణాంతరంగ... గంగామాత అనుగ్రహిస్తుందంటారు. ఇహలోక సుఖాలతో పాటు మోక్షం కూడా లభిస్తుందని స్కాంద పురాణ వచనం.

నందినీ నళినీ సీతా మాలినీ చ మహాపగా!

విష్ణు పాదాబ్జ సంభూతా గంగా త్రిపథ గామినీ!!

భాగీరథీ భోగవతీ జాహ్నవీ త్రిదశేశ్వరీ

ద్వాదశైతాని నామాని యత్ర యత్ర జలాశయే!

స్నానకాలే పఠేన్నిత్యం మహాపాత నాశనమ్!!

ఈ పన్నెండు నామాలతో గంగను స్మరించితే పాప హరణం.

గంగా గంగేతి యో బ్రూయాత్ యోజనానామ్ శతైరపి

ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి!!

అంబ త్వద్దర్శనాన్ముక్తిః న జానే స్నానజం ఫలం!

స్వర్గారోహణ సోపానే మహాపుణ్య తరంగిణి!!

విశ్వేశం మాధవం ఢుంఢిం దండపాణించ భైరవమ్

వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికామ్!!

అతి తీక్ష్ణ మహాకాయ కల్పాంత దహనోపమ

భైరవాయ నమస్తుభ్యం అనుజ్ఞాం దాతుమర్హసి!!

**త్వం రాజా సర్వ తీర్థానాం త్వమేవ జగతః పితా**

**యాచితో దేహి మే తీర్థం సర్వ పాపాపనుత్తయే!!**

**యోఽసౌ సర్వగతో విష్ణుః చిత్స్వరూపీ జనార్దనః**

**స ఏవ ద్రవరూపేణ గంగాంభో నాత్ర సంశయః!!**

దశ పాపహర దశమి అనగా పది పాపాలను పోగొట్టే దశమి అని అర్థం. ఇది జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి నుండి దశమి వరకూ చేస్తారు. పంచాంగంలో కూడా దశహరాదశాశ్వమేథేస్నానమ్; ఇతి ఆరభ్య దశమీ పర్యంతమ్ ' అని ఉంటుంది. అనగా ఈ రోజు ఏ నదిలో స్నానం చేసినా విశేషమైన ఫలముంటుంది. ముఖ్యంగా గంగానదిలో చేస్తే గొప్ప విశేషం. అందునా 'కాశీ' లో దశాశ్వమేధ ఘట్టంలో గంగాస్నానం సంపూర్ణ పుణ్య ఫలం!

గంగావతరణ జ్యేష్ఠ శుక్ల దశమీ బుధవారం హస్తా నక్షత్రంలో అయినట్లుగా వాల్మీకి రామాయణం చెప్తోంది అంటున్నారు. వైశాఖ మాస శుక్ల సప్తమి నాడు గంగావతరణం జరిగిందని గ్రంథాంతరాల్లో ఉంది. గంగావతరణకు ఇది మరొక తిథి. ఈ రోజు గంగావతరణ

అయినా కాకపోయినా ఈ పండుగ గంగానదిని ఉద్దేశించి చేయబడింది కావడం నిజం.

ఈ వ్రత విధానం (దశపాపహర దశమి) స్కంధ పురాణంలో ఉంది. గంగాదేవి కృపను సంపాదించటమే ఈ పండుగ ప్రధానోద్దేశం. దీన్ని గంగాత్మకమని అంటారు. గంగానీరు ఎంతో పవిత్రం, ఎన్నినాళ్ళు న్నా చెడిపోదు. అసలు గంగానది తీరాలు అనేకం తీర్థ స్థలాలు. కాశీ, హరిద్వార్, ప్రయాగ మొదలైన నదీ తీరాల్లో ఈ పండుగ బాగా చేస్తారు. అక్కడ గంగా దేవి ఆలయాలున్నాయి. గంగ పూజ కూడా అక్కడ చేస్తారు.

ఈ రోజున గంగా స్నానం చేసి పూజ చేసి గంగా స్తోత్రం పఠిస్తే దశ విధ పాపాలు తొలుగుతాయి అని వ్రతగ్రంధం.

ఈ గంగాత్మక దశమికి మరోపేరు దశపాపహార దశమి అని; దశ హర దశమి అని కూడా అంటారు. దీనికి శాస్త్ర ప్రమాణం

శ్లో: లింగం దశాశ్వ మేధేశం
దృష్ట్వా దశహరాతి ధే
దశ జన్మార్జితైః పాపైః
త్యజ్యతే నాత్రసంశయః

దశహర తిధినాడు దశాశ్వ మేధ ఘట్టంలోని లింగము చూచినట్లయి తే లోగడ పది జన్మలలో చేసిన పాపం నిస్సందేహంగా నశిస్తుందని తాత్పర్యం.

స్నాన సంకల్పంలో కూడా ఈనాడు "మమ ఏతజ్జన్మ జన్మాంతర సముద్భూత దశవిధ పాపక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం దహహర మహా పర్వ నిమిత్తం స్నానమహం కరిష్యే" జన్మ జన్మాంతరాల నుండి వచ్చిన పది విధాలైన పాపాలు పోగొట్టే స్నానమని దీని భావం. పూజ కూడ పది పూవ్వులతో, పది రకాల పళ్ళతో నైవేద్యంగా చేస్తారు అని చెబుతారు.

గంగా దేవి పూజా మంత్రం

నమో భగవతేయై దశపాపహరాయై

గంగాయై నారాయణ్యేయ

రేవతేయై దక్షాయై శివాయై

అమృతాయై విశ్వరూపిణ్యేయ

నందిన్యేయ తేనమోనమః

ఓం నమశ్శివాయై నారాయణ్యేయ

దశహరాయై గంగాయై నమోనమః

షోడశపచార విధిచే గంగాపూజ చేస్తూ అందులో ఈ మూల మంత్రాన్ని అహోరాత్రులు అయిదు వేలసార్లు జపించి వ్రతం పూర్తి చేయాలి.

ఈ రోజున గంగానదిలో స్నానం చేస్తే విశేష పుణ్యఫలం. అది కుదరని పక్షంలో ఇంట్లో ఆయినా, మానసికంగా గంగానదిని, దశాశ్వమేధా ఘాట్‌ను భావన చేసి, గంగానదిని నీటిలో ఆవాహన చేసి స్నానం శిరఃస్నానం (తలస్నానం) చేయాలి. సూర్యోదయానికి స్నానం ముగించాలి. అటు తర్వాత గంగామాతను పూజించాలి. స్నానం చేసే సమయంలో, పూజ సమయంలో ఈ శ్లోకం పఠించాలి.

**ఓం నమ శ్శివాయై నారాయణ్యై**

**దశహరాయై గంగాయై నమోనమః**

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019

# గంగాదేవి పుట్టుక:



పూర్వం ఇక్ష్వాకువంశంలో పుట్టిన సగరుడనే రాజు అయోధ్యను పరిపాలించాడు.అతనికి ఇద్దరు భార్యలు.అయినా చాలాకాలం పాటు సగరునికి సంతానం కలగలేదు.ఏకారణం చేత సగరుడు మరమశివుని గురించి ఘోరమైన తపస్సు చేసాడు.పరమేశ్వరుడు ప్రత్యక్షమై,సగరా ! నీకు నీ మొదటి భార్య వలన అరవై వేల మంది పుత్రులు జన్మిస్తారు.కానీ అచిరకాలంలోనే మరణిస్తారు.రెండవ భార్య చేత ఒకే ఒక పుత్రుడు పుట్టి నీవంశోద్ధరణకు కారణం అవుతాడు.అతని వారసుల వలన నీ వంశం కీర్తి వంతమవుతుంది.అని దీవించి అంతరార్ధమవుతాడు.

కొంత కాలానికి పరమేశ్వరుని వరంచేత సగరుడు భార్యలు ఇద్దరు గర్భందాల్చి పుత్రులకు జన్మనిస్తారు.పెద్ద భార్య పుత్రులు కన్ను మిన్ను కానరాక అందరిని నానా బాధలకు గురిచేస్తూ ఉంటారు.దేవతలు వారి బాధలు భరించలేక బ్రహ్మ దేవునికి మొర పెట్టుకుంటారు.
వారికి బ్రహ్మ దేవుడు సగర పుత్రులు త్వరలోనే మరణిస్తారని సమాధానం ఇస్తాడు.

చిన్న భార్య పుత్రుడు అయిన అసమంజసుడు పాపభీతి లేకుండా ప్రవర్తిస్తూ ఉంటే అతనికి మహారాజు రాజ్య బహిష్కరణ విధిస్తాడు. (గంగా దేవి పుట్టుక) అతని కుమారుడు అంశుమంతుడు మాత్రం సగరుని వద్దే ఉండి పోతాడు.ఇది జరిగిన కొన్నాళ్ళకు సగరచక్రవర్తి అశ్వమేధ యాగం చేసాడు.యాగంలో వదిలిన అశ్వం దేశ దేశాలు తిరిగి చివరికి నీళ్ళులేని సముద్రంలో దాకున్నది.దానిని సంరక్షిస్తూ వెళ్ళిన సగరపుత్రులు గుఱ్ఱం కనపడక వెతుకుతూ వెళతారు .

గంగాదేవి పుట్టుక చివరకి నీళ్ళు లేని సముద్రం తవ్వుతూ తవ్వుతూ పాతాళానికి చేరుతారు.అక్కడ కపిల మహర్షి ధ్యానం లో ఉంటాడు.ఆమహర్షి తమ గుఱ్ఱాన్ని బంధిం చాడని అపోహతో అనరానిమాటలతో వారికి తపోభంగం కలిగిస్తారు.అందుకు కపిల మహర్షి కోపించి ఆఅరవై వేల మందిని కంటి చూపుతో బస్మం చేస్తాడు .

సగరునికి ఈ విషయం తెలిసి ఎంతో దుఃఖిస్తాడు.మనుమడు అంశుమంతుని పిలిచి యాగ అశ్వాన్ని తీసుకు రమ్మని కోరుతాడు.అంశుమంతుడు చురుకైన వాడు ,బుద్ధి మంతుడు.అతను తన తాతగారు చెప్పిన్నట్టు గుఱ్ఱాన్ని వెతుకుతూ

వెళ్ళి కపిల మహర్షిని కలిసి వచ్చిన కారణాన్ని చెపుతాడు.ముని పక్కనే ఉన్న భస్మ రాశిని చూపించి అంశుమంతా!పవిత్ర గంగా జలం ఈబూడిదను తాకిన క్షణంలో నేనీ పెద్ద తండ్రులకు ఉత్తమ గతులు ప్రాప్తిస్తాయని చెపుతాడు.

నీ మనుమడు గంగాదేవి నిభూమి మీదకి తీసుకు వస్తాడు. (గంగా దేవి పుట్టుక) నీవు మీ తురగాన్ని తీసుకువెళ్ళు అనిచెపుతాడు . అంశుమంతుడు సంతోషించి గుఱ్ఱాన్ని తీసుకు వెళ్ళి జరిగినది అంత తాత గారికి వివరించి యాగాన్ని పూర్తి చేయిస్తాడు. (గంగా దేవి పుట్టుక)నీరు లేని సముద్రాన్ని సగరపుత్రులు తవ్వటం వలనే దానికి సాగరం అని పేరు వచ్చింది.

తరువాత అంశుమంతుడు రాజ్యపాలన చేస్తాడు. (గంగా దేవి పుట్టుక) అనంతరం అతని కుమారుడు దిలీపుడు సింహాసనం అధిష్టించి తన వారికి ఉత్తమ గతులు కలిపించాలని ప్రయత్నం చేసి విఫలం అవుతాడు.దిలీపుని తరువాత అతని కుమారుడు భగీరధుడు పరిపాలన బాధ్యతలు స్వీకరించి తన తాతలకు ఉత్తమ గతులు

కల్పించాలని దీక్షతో అనేక వేలసంవత్సరాలు గంగ గురించి తపస్సు చేస్తాడు. గంగా దేవి పుట్టుక కోసం

అతని ప్రయత్నం ఫలించి గంగా దేవి ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకో మంటుంది."కపిలుని ఆశ్రమంలో సంవత్సరాలుగా పడిఉన్న తన పూర్వీకులకు ఉత్తమ గతులును ఇవ్వమని కోరుతాడు. (గంగా దేవి పుట్టుక) భగీరథ!నేను దివి నుండి భువికి వచ్చేటప్పుడు నావేగాన్ని పరమేశ్వరుడు తప్ప మరొకరు భరించలేరు.కాబట్టి శివుని ప్రార్థించమని చెపుతుంది.

(గంగా దేవి పుట్టుక)భగీరధుడు వెంటనే శివుని అనేక విధాలుగా ప్రార్థిస్తాడు.భోళాశంకరుడు ప్రత్యక్షమై నేను సురగంగను నాశిరస్సున ధరిస్తాను అని వరం ఇస్తాడు.ఇచ్చిన వరం ప్రకారం (గంగా దేవి పుట్టుక) గంగాదేవి కోటి మెరుపులులతో,వేగంతో,పరవళ్ళు తొక్కుతూ,నురగలు చిందిస్తూ,జల రూపంతో గొప్ప వేగంతో దివి నుండి భువికి దిగి వచ్చింది.

ఆవేగాన్ని భూమి తట్టుకోలేదని భావించిన పరమేశ్వరుడు గంగను తన జటాజూటంతో బంధించి,ఒక్క పాయను మాత్రం భూమి మీదకు

వదిలాడు .గంగాదేవి వెళ్ళే దారిలో జహ్నుడు అనే ముని హోమం చేస్తూ ఉంటాడు.వారి హోమ ద్రవ్యాలను తనలో కలిపేసు కోవటంతో ఆముని కోపించి గంగను మింగేస్తాడు.తిరిగి భగీరధుడు ప్రార్ధనతో ఆముని తన చెవుల ద్వారా బయటకు వదిలి వేస్తాడు.జహ్నుని ద్వారా తిరిగి జన్మించింది కనుక గంగాదేవిని జాహ్నవి అంటాము.

చివరకు అన్ని అవరోధాలను అధిగమించి గంగాదేవి పాతాళానికి చేరి భస్మ రాశిపై ప్రవహించి సగర కుమారులకు ఉత్తమ గతులు కల్పిస్తుంది భగీరథుని కోరికపై భువికి వచ్చినందున భగీరథి గ పేరు పొందింది.

*కాశీ ఖండం –26లో ఉన్న గంగా మహిమ –దశహర స్తోత్రం*

గంగా మహిమ –దశహర స్తోత్రం

కాశీ కి ఆనంద కాననం అనే పేరెలా వచ్చిందో కుమార స్వామి అగస్తునికి ఇలా వివ రించాడు .సాగర పుత్రులు అశ్వ మేదాశ్వం వెంట వెళ్లి కపిల మహర్షిని అవమానించి ఆయన క్రోధాగ్నికి దగ్దులైనారు .భగీరధుడు ఈ వృత్తాంతాన్ని విని ,వారికి ముక్తి కల్గించే ఉద్దేశ్యం తో

తపస్సు చేసి గంగను తీసుకు రావాలని నిశ్చయించుకొన్నాడు .హిమాలయాలకు వెళ్లి తపస్సు ప్రారంభించాడు .త్రిపద గామిని అయిన గంగ నుభూమికి తెచ్చి తన తన పితామహు లందర్నీ ఉత్తమ లోకాలకు పంపాలని ఆయన సంకల్పం గంగ సమస్త బ్రహ్మాం డాలకు ఆధారమైనది .శుద్ధ విద్యా స్వరూపిణి ,త్రిశక్తి .కరుణాంతరంగ .పరబ్రహ్మ స్వరూపిణి .చతుర్విధ పురుషార్ధాలు గంగా నదిలో ఉన్నాయి .గంగా దర్శనం చేతనే సకల పాపాలు నశిస్తాయి .గంగను స్మరిస్తే సంసార బంధ విముక్తి కలుగు తుంది .భక్తీ తొ తేనె ,నువ్వులు తొ కూడిన పిండాలను గంగోదకాల లో సమర్పించిన వాడి పితరులునూరేళ్ళు పరి తృప్తి పొందుతారు .

గంగా నది లో స్నానం సర్వ తీర్ధ ఫలదం .వ్రతాలలో సత్య వ్రతం ,దానాల్లో అభయ దానం ,పర్వతాలలో హిమవత్పర్వతం ఎంత గొప్పవో గంగ అంత గొప్పది .గంగా పానం ఎన్నో జన్మల పాపాన్ని హరిస్తుంది .గంగ లో అమా వాస్య నాడు స్నానం చేస్తే నూరు రెట్లు అధిక పుణ్యాన్నిస్తుంది .జ్యేష్ట శుద్ధ నవమి హస్తా నక్షత్రం లో స్నానం ,రాత్రి జాగరణ చేస్తే ,దీపాలను వెలిగించి హారతిస్తే ,దానం చేస్తే ఉత్తమ లోక ప్రాప్తి కలుగు తుంది .

గంగను పూజిస్తూ "శుభకరీ అగు గంగ కు నమస్కారం .రుద్ర రూపిణి సకల దేవత స్వరూపిణి ,నమస్కారం .ప్రాణి కోటి విశాహారిణీ నమోస్తుతే ,ముక్తి భుక్తి ఇచ్చే నీకు నమో నమః .స్వర్గ లోక ప్రాప్తి కల్గించు నీ కిదే నమస్కారం .మంగళ స్వరూపిణివి .పరాపరాలకు ఆధారం నీవే .నిర్వాణ సుఖాన్నిచ్చే నీకు వందనం .మూల ప్రకృతివి ,పరబ్రహ్మ స్వరూపిణివి నీకు ప్రణామం "అని గంగా స్తవం ఎవరు జ్యేష్ట శుక్ల దశమీ హస్తా నక్షత్రం లో ప ఠిస్తారో వారి జోలికి దరిద్రం రానే రాదు .శ్రీ మహా విష్ణువు ఎంతో శివుడు అంతే .ఉమకు గంగకు భేదం లేదు .శివ కేశవులకు లక్ష్మీ పార్వతులకు గంగా గౌరీ లకు భేదం ఉందని భావించే వాడు మూర్ఖుడు .



# ఆది శంకరుల గంగా స్తోత్రం



## ఆది శంకరుల గంగా స్తోత్రం

1::దేవి సురేశ్వరి భగవతి గంగే త్రిభువనతారిణి తరళతరంగే
శంకరమౌళివిహారిణి విమలే మమ మతిరాస్తాం తవ పదకమలే

ప్రకాశించేదానా! దేవతలకు దేవతా!పూజ్యురాలా! ఓ గంగాదేవీ! మూడు లోకములను తరింపచేయుదానా! ప్రకాశించే తరంగములు కలదానా!
శుభాలు కలిగించే శంకరుని కొప్పుపై విహరించుదానా! పవిత్రమైనదానా! నీ పాద పద్మములయందు ఎప్పుడు నా బుద్ధి నిలిచి యుండుగాక!

2::భాగీరథిసుఖదాయిని మాతస్తవ జలమహిమా నిగమే ఖ్యాతః
నాహం జానే తవ మహిమానం పాహి కృపామయి మామ జ్ఞానమ్

అందరికీ సుఖాన్ని కలిగించే భాగీరథి (భగీరథునిచే భూమికి తేబడినది) అని పిలువబడే గంగమ్మా! నీ పవిత్రమైన నీటి మహిమ వేదములలో వర్ణింపబడినది.
నీ యొక్క మహిమను నేను పూర్తిగా తెలుసుకోలేను. దయ కలిగిన దానా ! నా అజ్ఞానమును క్షమించు.

3::హరిపదపాద్యతరంగిణి గంగే హిమవిధుముక్తాధవళతరంగే

దూరీకురు మమ దుష్కృతిభారం కురు కృపయా భవసాగరపారమ్

గంగా మాతా! నువ్వు శ్రీహరి పాదములనుంచి పుట్టావు. నీ స్వచ్ఛమైన తరంగాలు , తెల్లటి మంచును, చంద్రుని, ముత్యాలను పోలిఉంటాయి. పాపభారాన్ని నానుంచి తొలగించు.ఈ సంసార సాగరాన్ని తరింపచేయి

4::తవ జలమమలం యేన నిపీతం పరమపదం ఖలు తేన గృహీతమ్

మాతర్గంగే త్వయి యో భక్తః కిల తం ద్రష్టుం న యమః శక్తః

గంగా మాతా! నీ స్వచ్ఛమైన నీటిని త్రాగినవాడు తప్పకుండా మోక్షాన్ని పొందుతాడు.

నీ భక్తుడిని చూసే శక్తి యమునికి ఉండదు. ( గంగాదేవి భక్తుడు యమలోకానికి వెళ్ళడని భావము)

5::పతితోద్ధారిణి జాహ్నవి గంగే ఖండిత గిరివరమండిత భంగే

భీష్మజనని హే మునివరకన్యే పతితనివారిణి త్రిభువన ధన్యే

గంగా మాతా! అధోగతిని పొందినవారిని నువ్వు ఉద్ధరిస్తావు. హిమలయ పర్వతములనుండి ప్రవహించే సం దర్భంలో పర్వతాగ్రాలను నువ్వు ఖండిస్తూ, ఒక రకమైన అలంకారాన్ని ఆ పర్వతాలకు ఇస్తుంటావు.

భీష్ముని కి తల్లీ ! జహ్ను ముని కూతురా ! జీవితంలో పడిన వారిని, పదవి చెడినవారిని ఉద్ధరిస్తావు. మూడు లోకాలను ధన్యము చేస్తావు.

6::కల్పలతామివ ఫలదాం లోకే ప్రణమతి యస్త్వాం న పతతి శోకే

పారావారవిహారిణి గంగే విముఖయువతి కృతతరలాపాంగే

ఓ గంగా మాతా! నువ్వు కల్పలత వలె లోకాలకు ఫలాలను అందిస్తుంటావు. నీకు నమస్కరించినవాడు ఏనాడు శోకాన్ని పొందడు.

అనురాగముతో కదిలే చూపులు కలిగిన యువతి చూపులవలె - నువ్వు సముద్రములో కలిసేటప్పుడు (విహరించేటప్పుడు) నీ తరంగాలు ఉంటాయి.

7::తవ చేన్మాతః స్రోతః స్నాతః పునరపి జఠరే సోపి న జాతః

నరకనివారిణి జాహ్నవి గంగే కలుషవినాశిని మహిమోత్తుంగే

ఓ గంగా మాతా! ఒక్కసారి నీలో స్నానము చేసిన వాడు , మళ్ళీ పునర్జన్మను పొందడు

నువ్వు నరకాన్ని నివారించేదానివి.పాపాలను నశింపచేసే దానివి. ఉన్నతమైన మహిమలు కలదానివి.

8::పునరసదంగే పుణ్యతరంగే జయ జయ జాహ్నవి కరుణాపాంగే

ఇంద్రముకుటమణిరాజితచరణే సుఖదే శుభదే భృత్యశరణ్యే

ఓ జాహ్నవీ దేవీ ! నీ కు జయము. జయము. నువ్వు ఈ మలిన యుక్తమైన శరీరాన్ని నీ తరంగాలతో పవిత్రము చేస్తావు.

నీ పాదాలు ఇంద్ర కిరీటములోని మణుల కాంతులతో అలంకరించబడి ఉంటాయి. సేవా భావంతో నీకు శరణన్నవానికి సుఖాన్ని ఇస్తావు. శుభాన్ని ఇస్తావు.

9::రోగం శోకం తాపం పాపం హర మే భగవతి కుమతికలాపమ్

త్రిభువనసారే వసుధాహారే త్వమసి గతిర్మమ ఖలు సంసారే

ఓ పూజ్యురాలైన గంగా మాతా! నా రోగాన్ని, విచారాలను, పాపాలను, చెడు భావాలను తొలగించు.

నువ్వు మూడు లోకాలకు సార భూతమైన దానివి. ఈ భూమికి నువ్వు ఒక హారమువంటి దానివి.ఈ సంసారములో నువ్వే నాకు గతిపై ఉన్నావు.

10::అలకానందే పరమానందే కురు కరుణామయి కాతరవంద్యే
తవ తటనికటే యస్య నివాసః ఖలు వైకుంఠే తస్య నివాసః

ఓ అలకానందా ! గంగాదేవీ! పరమానందము ఇచ్చేదానా ! భయపడిన వారిచే నమస్కరింపబడేదానా! నా యందు దయ యుంచు.
నీ తీరములో ఎవడు ఉంటాడో, వాడు వైకుంఠములో ఉన్నట్లే.
విశేషాలు
గంగ హిమాలయాలలో గంగోత్రి వద్ద ప్రారంభమై దేవప్రయాగ వద్ద అలకానంద ఉపనదితో కలిసి ఉత్తరాంచల్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మీదుగా 2,525 కి.మీ. ప్రయాణించి కోల్ కత వద్ద గంగాసాగర్ లో (బంగాళఖాతం) కలుస్తున్నది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో గంగ దేశంలోని 40 శాతం మందికి త్రాగునీరు అందిస్తున్నది. 50 కోట్లమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిని కలిగిస్తున్నది. అటువంటి గంగలోనికి నిత్యం 270 కోట్ల లీటర్ల కాలుష్య

జలం చేరుతూ గంగ పవిత్రతకు భంగం కలిగిస్తున్నది.(అంతర్జాల సౌజన్యం)

11::వరమిహ నీరే కమఠో మీనః కిం వా తీరే శరటః క్షీణః
అథవాశ్వపచో మలినో దీనస్తవ న హి దూరే నృపతికులీనః

ఓ గంగా మాతా! నీ నీటిలో తాబేలుగా కాని, చేపగా కాని, నీ నీటి ఒడ్డున అల్పమైన ఊసరవెల్లిగా కాని జీవించుట ఎంతో అదృష్టము ఉంటే కాని కలుగదు.
పవిత్రమైన నీ నది ఒడ్డున కుక్కను వండుకొని తినే శ్వపచుడు, నీకు దూరంగా జీవించే ఉత్తమ కులీనుడైన రాజు కంటె గొప్పవాడు.

12::భో భువనేశ్వరి పుణ్యే ధన్యే దేవి ద్రవమయి మునివరకన్యే
గంగాస్తవమిమమమల
శ్రీ సాయి శరణం, [31.05.20 20:15]ం నిత్యం పఠతి నరో యః స జయతి సత్యమ్

ప్రపంచానికి ఈశ్వరీ ! ఓ పుణ్యురాలా ! ధన్యురాలా! దేవీ! ద్రవ రూపములో మహా ముని జహ్ను మహర్షి కుమార్తె గా మారిన దానా !

పవిత్రమైన ఈ గంగాస్తవమును ప్రతిరోజూ ఎవడు చదువుతాడో, అతనికి తప్పక జయము సిద్ధిస్తుంది.

13::యేషాం హృదయే గంగా భక్తిస్తేషాం భవతి సదా సుఖముక్తిః
మధురాకంతా పంఝుటికాభిః పరమానందకలితలలితాభిః

ఎవరి హృదయములో గంగా భక్తి ఉంటుందో, అతడు తప్పకుండా స్వేచ్ఛ యొక్క ఆనందాన్ని హృదయములో అనుభవిస్తాడు.
పంఝుటికా చందస్సు లో (?) మధురాహ్లాదముగా రచింపబడిన ఈ గంగా స్తోత్రము పరమానంద సంభరితమైనది.

14::గంగాస్తోత్రమిదం భవసారం వాంఛితఫలదం విమలం సారమ్
శంకరసేవక శంకర రచితం పఠతి సుఖీః తవ ఇతి చ సమాప్తః

ఈ సంసారములోని సారము ఈ గంగా స్తోత్రము. ఈ స్తోత్రాన్ని భక్తితో చదువుకొన్నవారికి కోరిన కోరికలు నెరవేరుతాయి.ఇది స్వచ్ఛమైనది.

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019

# గంగాష్టోత్తర శతనామావలీ ॥



శంకరుని సేవకుడైన శంకరునిచే ఈ స్తోత్రము రచింపబడినది.ఈ స్తోత్రము ఆసాంతము చదివిన వాడు సుఖము పొందుతాడు. అందరికి జయాన్ని కోరుతూ ఇంతటితో ఈ స్తోత్రము ముగిసినది.

## గంగాష్టోత్తర శతనామావలీ ||

ఓం గంగాయై నమః |

ఓం విష్ణుపాదసంభూతాయై నమః |

ఓం హరవల్లభాయై నమః |

ఓం హిమాచలేన్ద్రతనయాయై నమః |

ఓం గిరిమణ్డలగామిన్యై నమః |

ఓం తారకారాతిజనన్యై నమః |

ఓం సగరాత్మజతారకాయై నమః |

ఓం సరస్వతీసమయుక్తాయై నమః |

ఓం సుఘోషాయై నమః |

ఓం సిన్ధుగామిన్యై నమః | || ౧౦ ||

ఓం భాగీరత్యై నమః ।

ఓం భాగ్యవత్యై నమః ।

ఓం భగీరతరథానుగాయై నమః ।

ఓం త్రివిక్రమపదోద్భూతాయై నమః ।

ఓం త్రిలోకపథగామిన్యై నమః ।

ఓం క్షీరశుభ్రాయై నమః ।

ఓం బహుక్షీరాయై నమః ।

ఓం క్షీరవృక్షసమాకులాయై నమః ।

ఓం త్రిలోచనజటావాసాయై నమః ।

ఓం ఋణత్రయవిమోచిన్యై నమః । || ౧౦ ||

ఓం త్రిపురారిశిరఃచూడాయై నమః ।

ఓం జాహ్నవ్యై నమః ।

ఓం నరకభీతిహృతే నమః ।

ఓం అవ్యయాయై నమః ।

ఓం నయనానన్దదాయిన్యై నమః ।

ఓం నగపుత్రికాయై నమః ।

ఓం నిరఞ్జనాయై నమః ।

ఓం నిత్యశుద్ధాయై నమః ।

ఓం నీరజాలిపరిష్కృతాయై నమః ।

ఓం సావిత్ర్యై నమః । || ౩౦ ||

ఓం సలిలావాసాయై నమః ।

ఓం సాగరాంబుసమేధిన్యై నమః ।

ఓం రమ్యాయై నమః ।

ఓం బిన్దుసరసే నమః ।

ఓం అవ్యక్తాయై నమః ।

ఓం అవ్యక్తరూపధృతే నమః ।

ఓం ఉమాసపత్న్యై నమః ।

ఓం శుభ్రాఙ్గాయై నమః ।

ఓం శ్రీమత్యై నమః ।

ఓం ధవలాంబరాయై నమః । || ౪౦ ||

ఓం ఆఖణ్డలవనవాసాయై నమః ।

ఓం కంఠేన్దుకృతశేకరాయై నమః ।

ఓం అమృతాకారసలిలాయై నమః ।

ఓం లీలాలింగితపర్వతాయై నమః ।

ఓం విరిఞ్చికలశావాసాయై నమః ।

ఓం త్రివేణ్యై నమః ।

ఓం త్రిగుణాత్మకాయై నమః ।

ఓం సంగత అఘౌఘశమన్యై నమః ।

ఓం భీతిహర్త్రే నమః ।

ఓం శంఖదుందుభినిస్వనాయై నమః । || ౩౦ ||

ఓం భాగ్యదాయిన్యై నమః ।

ఓం నన్దిన్యై నమః ।

ఓం శీఘ్రగాయై నమః ।

ఓం శరణ్యై నమః ।

ఓం శశిశేకరాయై నమః ।

ఓం శాఙ్కర్యై నమః ।

ఓం శఫరీపూర్ణాయై నమః ।

ఓం భర్గమూర్ధకృతాలయాయై నమః ।

ఓం భవప్రియాయై నమః । ।। ౬౦ ।।

ఓం సత్యసన్ధప్రియాయై నమః ।

ఓం హంసస్వరూపిణ్యై నమః ।

ఓం భగీరతభృతాయై నమః ।

ఓం అనన్తాయై నమః ।

ఓం శరచ్చన్ద్రనిభాననాయై నమః ।

ఓం ఓంకారరూపిణ్యై నమః ।

ఓం అనలాయై నమః ।

ఓం క్రీడాకల్లోలకారిణ్యై నమః ।

ఓం స్వర్గసోపానశరణ్యై నమః ।

ఓం సర్వదేవస్వరూపిణ్యై నమః । ।। ౭౦ ।।

ఓం అంబఃప్రదాయై నమః ।

ఓం దుఃఖహన్త్ర్యైనమః ।

ఓం శాన్తిసన్తానకారిణ్యై నమః ।

ఓం దారిద్ర్యహన్త్ర్యై నమః ।

ఓం శివదాయై నమః ।

ఓం సంసారవిషనాశిన్యై నమః ।

ఓం ప్రయాగనిలయాయై నమః ।

ఓం శ్రీదాయై నమః ।

ఓం తాపత్రయవిమోచిన్యై నమః ।

ఓం శరణాగతదీనార్తపరిత్రాణాయై నమః । || ౮౦ ||

ఓం సుముక్తిదాయై నమః ।

ఓం పాపహన్త్ర్యై నమః ।

ఓం పావనాజ్ఞాయై నమః ।

ఓం పరబ్రహ్మస్వరూపిణ్యై నమః ।

ఓం పూర్ణాయై నమః ।

ఓం పురాతనాయై నమః ।

ఓం పుణ్యాయై నమః ।

ఓం పుణ్యదాయై నమః ।

ఓం పుణ్యవాహిన్యై నమః ।

ఓం పులోమజార్చితాయై నమః । || ౯౦ ||

ఓం భూదాయై నమః ।

ఓం పూతత్రిభువనాయై నమః ।

ఓం జయాయై నమః ।

ఓం జంగమాయై నమః ।

ఓం జంగమాధారాయై నమః ।

ఓం జలరూపాయై నమః ।

ఓం జగద్ధాత్ర్యై నమః ।

ఓం జగద్భూతాయై నమః ।

ఓం జనార్చితాయై నమః ।

ఓం జహ్నుపుత్ర్యై నమః । || ౧౦౦ ||

ఓం జగన్మాత్రే నమః ।

ఓం జంభూద్వీపవిహారిణ్యై నమః ।

ఓం భవపత్న్యై నమః ।

ఓం భీష్మమాత్రే నమః ।

ఓం సిక్తాయై నమః ।

ఓం రమ్యరూపధృతే నమః ।

ఓం ఉమాసహోదర్యై నమః ।

ఓం అజ్ఞానతిమిరాపహృతే నమః । || ౧౦౮ ||

॥ఓం తత్సత్॥

॥శ్రీ గంగాష్టోత్తర శతనామావలిః సంపూర్ణా॥



సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019